1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 25 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 25 january 2025 PAGES : 8 PRICE : 5/-

## బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి

# ఏపీ ఆదుకోండి

- వచ్చే బడ్జెట్‌లో ఏపీకి అధిక నిధులు కేటాయించాలి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు విజ్ఞప్తి
- సీఎం వెంట కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



**దిల్లీ/అమరావతి :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం దిల్లీలోని నార్త్‌బ్లాక్‌లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. దాదాపు 45 నిమిషాలపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు. ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆమె ముందుంచారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం ముఖ్యమంత్రి.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషీలనూ సీఎం కలిసి రాష్ట్రానికి సంబంధించి వివిధ ప్రాజెక్టుల మంజూరు చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి వెంట కేంద్ర ఉక్కు భారీ - మిగతా3లో



## 15 రోజుల్లో రాజధాని నిర్మాణానికి పనులు ప్రారంభం

### ఈ నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తి

**అమరావతి**

రాజధాని అమరాతి నిర్మాణ పనులు ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తి చే స్తామన్నారు. శు క్రవారం మంత్రి నారాయణ రాజధాని ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి.. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు. ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. “రాజధానిని ప్రపంచంలో టాప్%-%5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. - మిగతా3లో



## దళిత ఓట్లపై ప్రధాన పార్టీల గురి

- మరి ఆ ఓటర్లు ఎవరివైపో..!
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరగబోతోంది.
- మూడు ప్రధాన పార్టీలు పోటీపడి ఓటర్లపై హామీలు
- ఈసారి ఢిల్లీలో దళితుల ఓట్లు మూడు పార్టీల మధ్య చీలిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా

## గ్రీన్ ఎనర్జీతో ఏపీలో భారీగా పెట్టుబడులు

- రాబోయే ఐదేళ్ల కాలంలో ఏపీ మొత్తం క్లీన్ ఎనర్జీనే ప్రముఖ పాత్ర
- సీఎం చంద్రబాబు అభివృద్ధి చేసిన ఐటీ రంగంతో తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు
- ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారు
- గ్రీన్ ఎనర్జీతో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుంది
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**విజయవాడ**

రాబోయే ఐదేళ్ల కాలంలో ఏపీ మొత్తం క్లీన్ ఎనర్జీనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాంక్లేవ్ -2025లో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. - మిగతా3లో

## నూతనోత్తేజంతో, అద్భుత ప్రగతిలో అటవీ శాఖ

# పచ్చగా కళకళలాడాలి

- ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో సమూల మార్పులపై దృష్టి
- అటవీ శాఖలో సమూల మార్పులపై దృష్టి పెట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- అధికారులకు కీలక ఆదేశాలు
- శాఖలో ఉన్న సమస్యలు, పరిష్కారం మార్గాలపై నివేదిక సిద్ధం చేయాలన్న పవన్



**అమరావతి**

గత ఆరు నెలలుగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పూర్తి స్థాయిలో దృష్టి నిలిపి, గ్రామీణ పాలన, క్షేత్రస్థాయి పర్యట నలు, అభివృద్ధి, సంస్కరణలతో తనదైన ముద్ర వేసిన ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తాజాగా తన పరిధిలోని అటవీశాఖలో సమగ్ర మార్పుల మీద దృష్టి సారించారు. రాష్ట్ర అటవీశాఖకు ఎదురవుతున్న సవాళ్లను, శాఖాపరంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రాధాన్య క్రమంలో మార్పులు తీసుకురావాలని భావిస్తున్నారు. దశాబ్దాలుగా అటవీ శాఖలో ఉన్న సమస్యలు, పరిష్కారం మార్గాలపై సత్వరమే నివేదిక సిద్ధం చేయాలని శాఖ పి.సి.సి.ఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్‌లను ఆయన ఆదేశించారు. గత కొన్నాళ్లుగా అటవీ శాఖ సరైన ప్రగతిని సాధించలేకపోయిందని ఆయన గుర్తించారు. సమర్థత కలిగిన నాయకత్వం అటవీ శాఖకు ఉన్నప్పటికీ సరైన ఫలితాలు సాధించలేకపోయిందని, దీన్ని సరిదిద్దుకోవాల్సిన - మిగతా3లో





## మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్

- ఇకపై ఆ ప్రాంతాల్లో లిక్కర్ బంద్..!
- మధ్యప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్రంలోని 17 ముఖ్య నగరాల్లో మద్య నిషేధాన్ని విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన
- రాష్ట్రంలో మద్య నిషేధం దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో కొన్ని నగరాల్లో నిషేధాజ్ఞలు విధిస్తూ నిర్ణయం
- ఈ మేరకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# రాజకీయాలకు గుడ్ బై



- నా భవిష్యత్తు ఇక వ్యవసాయం
- రేపు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా
- వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి
- ఇక నా భవిష్యత్తు వ్యవసాయం: విజయసాయిరెడ్డి
- పాలిటిక్స్ నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటన
- తాను ఏ పార్టీలోకి వెళ్లబోవడంలేదని స్పష్టీకరణ
- చంద్రబాబు కుటుంబంతో నాకెలాంటి విభేదాలు లేవు...
- పవన్ తో చిరకాల స్నేహం నాది: విజయసాయి
- టీడీపీతో రాజకీయంగా మాత్రమే విభేదించానని వెల్లడి

**అమరావతి**

రాజకీయాల నుంచి తప్పుకొంటున్నట్టు వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు. అదేవిధంగా రాజ్యసభ సభ్యత్వానికి శనివారం రాజీనామా చేస్తున్నట్టు ట్వీట్ చేశారు. ఏ రాజకీయ పార్టీలో చేరను. వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చేయలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతికి సదా కృతజ్ఞుడిని. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నా. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన - మిగతా3లో

# నూతనోత్తేజంతో, అద్భుత ప్రగతిలో అటవీ శాఖ పచ్చగా కళకళలాడాలి

-మొదటిపేజీ తరువాయి

అవసరం ఉందని స్పష్టం చేశారు. శాఖలో పూర్తిస్థాయి మార్పుచేర్పులతో మళ్లీ అటవీశాఖను రాష్ట్ర అవసరాల్లో, అభివృద్ధిలో ప్రాధాన్య స్థానంలో నిలిపేందుకు ప్రయత్నం మొదలుపెట్టారు. నూతనోత్తేజంతో, అద్భుత ప్రగతిలో అటవీ శాఖ పచ్చగా కళకళలాడాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలో భూముల పరిరక్షణను తొలి ప్రాధాన్యంగా తీసుకున్నారు. ముఖ్యంగా కడప అటవీ డివిజన్ పరిధిలో అటవీ భూముల ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆ డివిజన్ పరిధిలో విలువైన భూములు, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే భూములను రక్షించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

శేషాచలంలో లభ్యమయ్యే ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడంపై పకడ్బందీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రం నుంచి వేర్వేరు మార్గాల్లో ఇతర రాష్ట్రాల సరిహద్దుల ద్వారా అక్రమ రవాణా అవుతున్న ఎర్రచందనాన్ని అరికట్టాలని భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని పోలీసులకు దొరుకుతున్న ఎర్రచందనాన్ని వారు అక్కడే వేలం వేస్తుండటంతో రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని గుర్తించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ .. రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ఠమైన



నిఘా ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అడవుల్లో దొరుకుతున్న నాణ్యమైన, మేలైన, అరుదుగా దొరికే అటవీ ఉత్పత్తుల నుంచి ఆదాయం పెంపుదలకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని భావిస్తున్నారు. గిరిజనులను దీనిలో భాగం చేసి మార్కెటింగ్ చేయడం మీద తగిన మార్గం చూపాలని భావిస్తున్నారు. దానికి కార్పొరేట్ మార్కెట్ రంగంలో ఉన్నవారి సహకారం తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన విధంగా రాష్ట్రం 50 శాతం పచ్చదనం అభివృద్ధిని సాధించే దిశగా ముందుకు వెళ్లవచ్చని అధికారులకు పవన్ సూచించారు.

అంతే కాకుండా వన్య ప్రాణుల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. అడవుల్లో వేటను నిషేధించి, నిఘాను పెంపొందించడంతో పాటు గిరిజనులు సైతం అటవీ ప్రాణుల రక్షణ పట్ల చైతన్యం తీసుకురావడం ప్రధానమైన అంశంగా తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాల్లో మదపుటేనుగుల గుంపు సమస్యపై సమీక్షించారు. కర్ణాటక ప్రభుత్వంతో మరోసారి మాట్లాడి కుంకీ ఏనుగులను త్వరితగతిన తీసుకురావాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. దేశం ఏటా రూ.22 వేల కోట్ల విలువైన కలప ఆధారిత దిగుమతులను చేసుకుంటున్న నేపథ్యంలో దాన్ని నివారించేందుకు అటవీ శాఖ ద్వారా దేశ అవసరాలకు తగిన కలప ఉత్పత్తులను తయారు చేసే దిశగా ఓ సమగ్రమైన ప్రణాళికను సిద్ధం చేయాలని పవన్ భావిస్తున్నారు. రాష్ట్రం నుంచి అధికంగా కలప ఉత్పత్తులు తయారు అయితే, దేశం దిగుమతి చేసుకునే ఉత్పత్తులను తయారు చేయగలిగితే అద్భుతాలు సాధించవచ్చని, 2047 నాటికి భారతదేశం కలప ఉత్పత్తులను ఎగుమతి చేసే దిశకు చేరుకోవాలని కార్యాచరణ నివేదికను రూపొందించాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు.

# స్టీల్ ప్లాంట్ లో ఏం జరుగుతోంది

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం నేపథ్యంలో.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.11,444 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీ ప్రకటించింది. దీనిపై రాజకీయ నాయకులు, కార్మిక సంఘాల నేతలు, మేధావులు స్టీల్‌ప్లాంట్ గురించి చర్చిస్తున్నారు.ప్రభుత్వంలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు.. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని అంటున్నారు. మరోవైపు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. భద్రతా సిబ్బందిని తొలగిస్తున్నారు. ఇది ప్రైవేటీకరణలో భాగమేనని కార్మిక సంఘాల నేతలు చెబుతోన్నారు. ఏళ్ల తరబడి స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో నడిచే ఫైర్ స్టేషన్‌ను ప్రైవేట్‌కు వ్యక్తులకు ఇచ్చేందుకు టెండర్లు పిలిచారు. ఇప్పుడు భద్రతా సిబ్బందిని కుదిస్తోన్నారు.దీనిని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒకపక్క ప్యాకేజీతో హడావుడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. మరోవైపు ప్రైవేటీకరణ చర్యలు ఆపటం లేదని కార్మిక సంఘం నేత సీహెచ్ నర్సింగ్‌రావు విమర్శించారు. ఇప్పటికే కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో దాదాపు 800 మందిని రెన్యువల్ చేయలేదు. ఉద్యోగులు, అధికారులను వీఆర్ఎస్ పేరుతో పంపించే ప్రక్రియ సాగుతోంది. ఇంకోవైపు ఉద్యోగులకు ఇవ్వాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఎల్‌టీఏ, హెఆర్ఏలు నిలిపివేశారు. దసరా, దీపావళి బోనస్ పూర్తిగా ఆపేశారుప్రధాన గేటు వద్ద ఉండే సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బందిని తగ్గిస్తున్నట్లు.. సీజీఎం (వర్క్స్)కు సీనియర్ కమాండెంట్ లేఖ రాశారు. సాధారణ షిఫ్టుల్లో లోపలికి, బయటకు వచ్చే సమయంలో వాహనాల తనిఖీలు చేసే సిబ్బందిని కుదించారు. జనవరి 22నుంచే తగ్గింపు వర్తించేలా లేఖలో పేర్కొన్నారు. దీంతో 10 నుంచి 12 మంది ఉండే సీఐఎస్ఎఫ్ సిబ్బంది స్థానంలో.. కేవలం నలుగురిని మాత్రమే ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు.ఇప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ స్కీంలో.. భారీ కోతలకు యాజమాన్యం ప్రతిపాదన చేసింది. ఆమోదం తరువాత త్వరలోనే ఇది అమలులోకి రానుంది. రిటైర్డ్



ఉద్యోగులకు గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ స్కీం (జీఎంఎస్) అందిస్తున్నారు. ఈ పథకంలో దంపతులకు రూ.6 లక్షల వరకూ మెడికల్ ఇన్సురెన్స్ వర్తిస్తుంది. దంపతులిద్దరూ ఇన్సురెన్సు వాటా కింద రూ.2,600 ఏటా చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన నగదును స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం భరిస్తోంది.ఓపీడీ ఇద్దరికి రూ.16 వేలు ఇస్తారు. స్టీల్‌ప్లాంట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటే ఉచితం. బయట ఎక్కడ పరీక్షలు చేయించుకున్నా, మందులు కొనుగోలు చేసిన ఓపీడీ నగదు రీయింబర్స్‌మెంట్ చేస్తారు. ఇప్పుడు ఆ విధానాన్ని మార్చారు. ఉద్యోగులు 30 శాతం కట్టాల్సి ఉంటుంది. దీనివల్ల రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలన్నింటిపై రూ.9 కోట్ల భారం పడుతోంది. ఓపీడీలో రూ.16 వేలులో సగానికి కోత విధించారు. దీనిపై కార్మిక, ఉద్యోగ సంఘాలు మండిపడుతోన్నాయి. మరోవైపు గొప్పగా చెప్పుకున్న పునరుద్ధరణ ప్యాకేజీకి సంబంధించిన విధివిధానాలు ఇప్పటికీ విడుదల కాలేదు. మొత్తం ప్యాకేజీ రూ.11,444 కోట్లు కాగా, మొదటి విడుతగా విడుదల చేసే రూ.10,300 కోట్ల విలువైన బాండ్లును ఏయే ఖర్చులకు ఉపయోగించాలో ఇంకా మార్గదర్శకాలు విడుదల కాలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీపై అయోమయం నెలకొంది. ప్యాకేజీ పట్ల అనుమానులు వ్యక్తం అవుతోన్నాయి. ప్యాకేజీ కేవలం ప్రకటన మాత్రమేనా లేక కార్యరూపం దాల్చుతుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఇప్పటి వరకు 700 మంది ఉద్యోగులు, అధికారులు వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా ఈనెల 31 వరకు వరకు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునేందుకు అవకాశం ఉంది. వీఆర్ఎస్ తీసుకునే వారి సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం ఉన్న 12,300 మంది శాశ్వత ఉద్యోగులు ఉండగా.. వారిలో ఈ ఏడాది ఆగస్టులో 800 మంది రిటైర్డ్ కాబోతున్నారు. ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గనుంది.

# రిపబ్లిక్ పరేడ్‌లో ఏటికొప్పాక బొమ్మలు

**విశాఖపట్టణం :** గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాక బొమ్మల శకటం (ఏటికొప్పాక బొమ్మలు– ఎకో ఫ్రెండ్లీ చెక్క బొమ్మలు థీమ్) ఎంపికైంది. తెలుగువారి సంప్రదాయాలను ప్రతిబింబించేలా అధికారులు ఈ శకటానికి రూపకల్పన చేశారు. ఇందులో ఏర్పాటుచేసిన శ్రీవేంకటేశ్వరస్వామి రూపం అందర్నీ ఆకట్టుకొనేలా ఉంది. ఇందులోనే వినాయకుడి ప్రతిమ, హరిదాసు, బొమ్మలకొలువు, చిన్నారుల ఆటపాటలకు సంబంధించిన చిత్రాలకు స్థానం కల్పించారు.అనకాపల్లి దగ్గరలోని వరాహనది ఒడ్డున ఉన్న ఏటికొప్పాక గ్రామం పేరుతో ఈ బొమ్మలు ప్రసిద్ధిగాంచాయి. 2020 ఆగస్టు 30న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశీయంగా తయారయ్యే బొమ్మలను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిస్తూ ఈ ఏటికొప్పాక బొమ్మల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. “చెక్కతో తయారుచేసే ఈ బొమ్మల్లో ఎక్కడా వంపు కోణం కనపడకపోవడం విశేషం. ఏటికొప్పాకలాంటి పర్యావరణ అనుకూల బొమ్మలను ప్రోత్సహిద్దాం” అని ప్రధాని అందులో పిలుపునిచ్చారు.కర్ణాటక (లక్కుండి: రాతి చేతిపనుల ఊయల), గోవా (గోవా సాంస్కృతిక వారసత్వం), ఉత్తరాఖండ్ (ఉత్తరాఖండ్: సాంస్కృతిక వారసత్వం, సాహస క్రీడలు), హర్యానా ( భగవద్గీతను ప్రదర్శిస్తోంది), జార్ఖండ్ (స్వర్ణిమ్ జార్ఖండ్: ఎ లెగసీ ఆఫ్ హెరిటేజ్ అండ్ ప్రోగ్రెస్), గుజరాత్ (స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్), పంజాబ్ (పంజాబ్ జ్ఞాన భూమి), ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 – స్వర్ణిమ్ భారత్ విరాసత్ ఔర్ వికాస్), బీహార్ (స్వర్ణిం భారత్: విరాసత్ ఔర్ వికాస్ –నలంద విశ్వవిద్యాలయం), మధ్యప్రదేశ్ (మధ్యప్రదేశ్ కీర్తి: కునో నేషనల్ పార్క్– ది ల్యాండ్ చీతలు), త్రిపుర (శాశ్వత భక్తి: త్రిపురలో 14 దేవతల ఆరాధన – ఖర్చీ పూజ), పశ్చిమ బెంగాల్ (’లక్ష్మీ భండార్’ ও ‘లోక్ ప్రసార్ ప్రకల్ప’ – బెంగాల్‌లో జీవితాలను శక్తివంతం చేయడం, స్వావలంబనను పెంపొందించడం), చండీగఢ్ (చండీగఢ్: వారసత్వం, ఆవిష్కరణ, స్థిరత్వం, సామరస్య సమ్మేళనం), ఢిల్లీ (నాణ్యమైన విద్య), దాద్రా నగర్ హవేలీ, డామన్ మరియు డయ్యూ (కుక్రి స్మారక చిహ్నంతో పాటు డామన్ ఏవియరీ బర్డ్ పార్క్ – భారత నావికాదళంలోని పరాక్రమ నావికులకు నివాళి) శకటాలు ప్రదర్శిస్తారు.సామాజిక న్యాయం, సాధికారత శాఖ (భారత రాజ్యాంగం, మన విరాసత్ (వారసత్వం), వికాస్, పథ్–ప్రదర్శక్ మూలస్తంభం), గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (జంజాతీయ గౌరవ్ వర్ష్), మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (మంత్రిత్వ శాఖ సమగ్ర పథకాల కింద పోషించబడిన మహిళలు, పిల్లల బహుముఖ ప్రయాణం), నూతన ও పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (స్వర్ణిమ్ భారత్: వారసత్వం, అభివృద్ధి), గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (లఖ్‌పతి దీదీ), ఆర్థిక సేవల విభాగం (దేశం ఆర్థిక పరిణామంలో అద్భుతమైన ప్రయాణం), భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ (ఐఎండి) (తీవ్ర వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం – ప్రాణాలను, జీవనోపాధిని కాపాడటం), పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ (స్వర్ణ భారత వారసత్వం, అభివృద్ధి దేశ స్వదేశీ పశువుల జాతులను స్థిరమైన గ్రామీణ వృద్ధికి చిహ్నాలుగా గౌరవించడం), మంత్రిత్వ శాఖ సంస్కృతి (స్వర్ణిమ్ భారత్: వారసత్వం, అభివృద్ధి), సిపిడబ్ల్యుడి (పుష్ప శకటంతో 75 సంవత్సరాల భారత రాజ్యాంగం) శకటాలను ప్రదర్శించనున్నాయి.రిపబ్లిక్ డే పరేడ్‌లో తొలిసారిగా ‘శశక్త్ ఔర్ సురక్షిత్ భారత్’ అనే థీమ్‌తో త్రి–దళాల శకటం పాల్గొననుంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. జనవరి 26న 76వ రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా ఉమ్మడిత్వం, సమైక్యత స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, త్రి–దళాల శకటం కర్తవ్య పథంలో తొలిసారిగా ప్రదర్శించనున్నట్లు తెలిపింది.

## రాజకీయాలకు గుడ్ బై

-మొదటిపేజీ తరువాయి

లేకుండా కృషి చేశా. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిదేళ్ల పాటు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాకు ప్రత్యేక ధన్యవాదాలు. తెదేపాతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలు, మిత్రులు, సహచరులు, పార్టీ కార్యకర్తలకు.. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు” అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీకాలం 2028 జూన్ వరకు ఉంది.

**ఇక నా భవిష్యత్తు వ్యవసాయం: విజయసాయిరెడ్డి**

వైసీపీ సీనియర్ నేత, జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన విజయసాయిరెడ్డి తన ట్వీట్ తో హాట్ టాపిక్ గా మారారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ఆయన చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... విజయసాయిరెడ్డి పార్టీ కోసం గళం విప్పిన సందర్భాలు అతి తక్కువ అని చెప్పాలి. విజయసాయి జగన్ కు దూరం జరుగుతున్నారని కొన్ని నెలలుగా ప్రచారం జరుగుతోంది. అది ఇవాళ నిజం అయింది. కాగా, రాజకీయాల నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన విజయసాయి... తాను ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. ఇక తాను వ్యవసాయం చేసుకుంటూ బతుకుతానని వెల్లడించారు. “ఇక నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకు, పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను” అని విజయసాయిరెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

**చంద్రబాబు కుటుంబంతో నాకెలాంటి విభేదాలు లేవు...**

టీడీపీతో రాజకీయంగా విభేదించానే తప్ప... చంద్రబాబు గారి కుటుంబంతో వ్యక్తిగతంగా ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ గారితో చిరకాల స్నేహం ఉంది అని వెల్లడించారు. ఇక, నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నానని విజయసాయి తన వీడ్కోలు ప్రకటనలో పేర్కొన్నారు. రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్ గారికి, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతమ్మ గారికి సదా కృతజ్ఞుడిని అంటూ ట్వీట్ చేశారు. జగన్ గారికి మంచి జరగాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. “పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్ గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ/రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశాను... కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశాను. దాదాపు 9 సంవత్సరాలు ప్రోత్సహించి... కొండంత బలాన్ని, మనోధైర్యాన్ని అందించి... తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీ గారికి, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గారికి ప్రత్యేక ధన్యవాదాలు” అంటూ విజయసాయి పేర్కొన్నారు.

## గ్రీన్ ఎనర్జీతో ఏపీలో భారీగా పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతీ ఇంట్లో ఒక వ్యక్తి ఉద్యోగస్తుడై ఉండాలని నాడు చంద్రబాబు నాయుడు సంకల్పించారని అన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి చేసిన ఐటీ రంగంతో తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రీన్ ఎనర్జీతో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుందని తెలిపారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

**రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు తగ్గుతున్నాయి: మంత్రి సత్యకుమార్ యాదవ్**

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు తగ్గుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ పాల్గొని మాట్లాడారు. అన్ని స్థాయిల్లో వ్యవస్థలో పద్ధతి ప్రకారం అన్ని పదవుల నిర్ణయం జరుగుతుందని చెప్పారు. అధికారంలో భాగస్వామ్యం ఉంది కనుక ప్రజల సమస్యలు తీర్చడంలో ముందున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. సూర్యఘర్ ద్వారా ప్రతీ ఇంటికి ఆదాయ వనరుగా మార్చే పనులు చేస్తున్నామని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. %ూూా% మోడ్‌లో మెడికల్ కాలేజీలు తేవాల్సిన పరిస్థితికి గత వైసీపీ ప్రభుత్వమే కారణమన్నారు. నిధులు సరిగా ఇవ్వకుండా కాలేజీల నిర్మాణం జరగకపోవడానికి గత ప్రభుత్వం కారణమని ఆరోపించారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీలో విద్యార్థినులకు హాస్టల్ లేదన్నారు. %ూ%4 మోడల్‌లో మెడికల్ కాలేజీలు వచ్చిన దానికి తగిన ఫ్రీ సీట్లు ఉంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి ఏపీ ఆదుకోండి

-మొదటిపేజీ తరువాయి



పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాజ్యసభ సభ్యుడు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు తదితరులు ఉన్నారు.

**ఆడపిల్లల భద్రత, శ్రేయస్సు మా లక్ష్యం**

ఏపీలో ఆడపిల్లల భద్రత, శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఆడపిల్లలందరికీ ట్విటర్‌లో శుభాకాంక్షలు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా ఆడపిల్లలు రేపటి మూలస్తంభాలుగా ప్రకాశించేలా చేస్తామని అన్నారు. ఆడబిడ్డలకు సమాన అవకాశాలు కల్పిస్తూ మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఉండవల్లి చేరుకున్న సీఎం చంద్రబాబు... అందుబాటులో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలతో భేటీ**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చారు. గత రాత్రి ఢిల్లీ వచ్చిన ఆయన ఇవాళ... కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ లను కలిశారు. ఈ సాయంత్రం ఢిల్లీ నుంచి బయల్దేరి ఉండవల్లి చేరుకున్నారు. ఆయనకు పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం, అందుబాటులో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశం అయ్యారు. దావోస్ పర్యటన వివరాలను నేతలతో పంచుకున్నారు. తాము సమావేశమైన కంపెనీలు, ఆ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్న తీరును వివరించారు.

## 15 రోజుల్లో రాజధాని నిర్మాణానికి పనులు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి.. మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్ర స్థాయి అధికారులందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశాం. విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అండర్ గ్రౌండ్‌లో ఉండేలా డిజైన్ రూపొందించాం” అని మంత్రి నారాయణ తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నాడు ఐటీ... నేడు పునరుత్పాదక విద్యుత్

## చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం
## పరిశోధనలతో యువత పారిశ్రామికవేత్తలుగా మారాలి
## సీఎం చంద్రబాబు సంస్కరణలతోనే ఐటీ రంగం అభివృద్ధి
## రాబోయే రోజుల్లో క్లీన్ ఎనర్జీదే కీలక పాత్ర
## సిద్ధార్థ సేవలు మరింత విస్తరించాలి
## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 24)

ప్రపంచపు ఆధునిక పోకడలను అందిపుచ్చుకుని అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి దార్శనికత ఉన్న నేత అవసరమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విజయవాడలోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాంక్లేవ్ 2025లో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లో ఐటీ రంగం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన ఐటీ అభివృద్ధి విధానాల వలనే వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు చెందిన ఎంతో మంది ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఐటీ రంగంలో నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. లక్షలాది మంది తెలుగువారికి గౌరవం తీసుకొచ్చింది ఐటీ రంగ ఉద్యోగాలే అన్నారు. వ్యవసాయ రంగంలో అప్పుడప్పుడూ వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు గ్రామీణ యువత కూడా ఐటీ రంగంలో కుటుంబానికో ఉద్యోగం సాధించాలని రెండు దశాబ్ధాలకు ముందే పిలుపునిచ్చిన నేత చంద్రబాబు అన్నారు. ముందు చూపుతో ఆయన చెప్పిన మాటలను కొందరు వ్యవసాయం దండగ అంటూ వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేశారన్నారు. గతంలో ఏ విధంగా ఐటీ ప్రాధాన్యతను గుర్తించి అభివృద్ధి చేశారో ఇప్పుడు పునరుత్పాదక విద్యుత్ ప్రాధాన్యతను గుర్తించి అదే విధంగా అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెరిగితే ఆంధ్రప్రదేశ్ ఆదాయం పెరగడంతో పాటు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అంతే కాకుండా కాలుష్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచి ఉత్తమ పరిశోధనలతో అవకాశాలను అందిపుచ్చుకుని ఎంతో మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా యువత మారాలని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

**పర్యావరణానికి చేటు చేయకుండా...** రాబోయే రోజుల్లో క్లీన్ ఎనర్జీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ప్రతి ఏటా 6 నుంచి 7 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందని దానికి తగిన విధంగా పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. థర్మల్ పవర్ వల్ల కాలుష్యం పెరగడంతో పాటు స్థానికులు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందుకే సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు కార్యచరణకు సంబంధించి ప్రధాని పాల్గొన్న ఒక సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు తాను కూడా పాల్గొన్నానని మంత్రి గొట్టిపాటి చెప్పారు. 8 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్న ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరే పునరుత్పాదక విద్యుత్ పై ప్రజెంటేషన్ ఇచ్చారని, రెండు, మూడు దశాబ్ధాలు ముందు ఆలోచించే ఆయన దార్శినికతకు అదే నిదర్శనమని కొనియాడారు. సమాజానికి ఉపయోగ పడేలా విద్యార్థులు తమ పరిశోధనలు సాగించి మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రి గొట్టిపాటి అభిలాషించారు. అదే విధంగా సిద్ధార్థ విద్యా సంస్థల సేవలు కేవలం విజయవాడ చుట్టుపక్కల (తరువాయి 4లో...)

# ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయమయ్యేలా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం అయ్యేలా వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో ఈ దిశగా విస్తృత అవగాహన కల్పించాల్సి ఉన్నదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లాస్థాయి ' బంగారు బాల్యం ' కమిటీ సమావేశం జరిగింది. ఎస్పి ఏ ఆర్ దామోదర్‌తో కలిసి వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో ఆమె చర్చించారు. బంగారు బాల్యం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా జిల్లాలో రూపొందించడానికి గల నేపథ్యాన్ని, ఇప్పటివరకు సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రధానంగా బాల్యవివాహాలను నివారించడంతో పాటు బాలికల సమగ్ర ఎదుగుదల కోసం బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు. అందుకే ప్రధానంగా ఆసుపత్రిలోనే ప్రసవాలు, జనన రిజిస్ట్రేషన్లు, ఆధార్ కార్డుల కోసం రిజిస్ట్రేషన్లు, పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారి ఆరోగ్యం కోసం సరైన చర్యలు తీసుకోవడం, అర్హులైన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారు స్థిరంగా కొనసాగేలాగా చూడడం, అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, డ్రాప్ అవుట్ అయిన 15-18 ఏళ్ల విద్యార్థులను తిరిగి విద్యాసంస్థల్లో చేర్పించడం, బాల పంచాయతీలు మరియు కౌమార దశ పిల్లల క్లబ్బులు ఏర్పాటు చేయటం, బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడటం - ఉల్లంఘన జరిగినప్పుడు కేసులు నమోదు చేయటం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించేలా బంగారు బాల్యం కార్యక్రమాన్ని

4




# ప్రభుత్వ యంత్రాంగానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలి

## రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

సామాజిక రుగ్మతలను రూపుమాపి ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదిగే సమాజ ఆవిష్కరణకు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ యంత్రాంగానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. "జాతీయ బాలిక దినోత్సవాన్ని" పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్సు హాలులో మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముందుగా "బాలికా స్వేఛ్ఛ - బాల్య వివాహాల నివారణ" కోసం మద్దత్తుగా ఏర్పాటు చేసిన బ్యానర్ పై వీరు సంతకాలు చేసారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడ పిల్లలు లేని సమాజం చీకటితో సమానమని వ్యాఖ్యానించారు. ఆడపిల్లలు పుట్టకూడదనుకోవడం, బాల్య వివాహాలు చేయడం వంటి రుగ్మతలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యత నిర్వహించాలని అయన అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నివారించడం కోసం కలెక్టరు ప్రత్యేక చొరవ తీసుకుని "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని రూపొందించారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై సమాజంలో చర్చ ప్రారంభమైందని, దీనిని మరింత ముందుకు తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తరఫున రూపొందించే ప్రతి పోస్టరులోనూ బంగారు బాల్యం గురించి తెలియచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బాలికల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని మంత్రి అన్నారు. మహిళా సాధికారతతో అరోగ్యకరమైన కుటుంబం ఏర్పడుతుందని, దీనికి విద్యే ప్రధాన ఆధారమని అయన చెప్పారు. ఇప్పటికే స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలు ఆర్థిక సాధికారత సాధించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బాల్య వివాహాలను నివారించడం కోసం అవసరమైతే కేజీబీవీ, రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో బాలికలకు సీట్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టరు మాట్లాడుతూ స్వీయ నిర్ణయ స్థాయికి మహిళలు ఎదగాలని అన్నారు. ప్రతి బాలిక కనీసం డిగ్రీ పూర్తి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలోని పరిణామాలను గమనిస్తూ స్వంత భావాలు వ్యక్తపరిచేలా ఉండాలని, తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా విజన్ డాక్యుమెంట్ లో మానవ వనరుల అభివృద్ధి - వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తు చేసారు. మేయర్ మాట్లాడుతూ లింగభేదం లేకుండా తల్లిదండ్రుల (తరువాయి 4లో...)

# 76వ గణతంత్ర వేడుకలు విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చెప్పారు. జిల్లా స్థాయి వేడుకలు జరిగే పోలీసు పరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్థిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ వేడుకలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే వారి హోదాను, సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ జాగిలాలు డెమో విన్యాసాలను తిలకించారు. డ్రోన్ కెమెరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని, అతిథులకు సీట్ల కేటాయింపు, వాహనాల పార్కింగ్, భద్రత (తరువాయి 4లో...)

# నాడు ఐటీ... నేడు పునరుత్పాదక విద్యుత్



ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాకుండా మారుమూల ప్రాంతాలకూ విస్తరించాలని కోరారు. సిద్ధార్థ అకాడమీ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ కళాశాలల నిర్మాణం కోసం అవసరం అయితే ప్రకాశం జిల్లాలో భూమి కేటాయించమని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. విద్యా రంగ అభివృద్ధికి సిద్ధార్థ అకాడమీ, దాని అనుబంధ సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి ప్రశంసించారు.

**అనంతపురం, కర్నూలు కేంద్రంగా క్లీన్ ఎనర్జీ...**

శాఖపరంగా ఏవైనా అవసరాలు ఉంటే తాను అందుబాటులో ఉంటానని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో 24 గంటలూ నాణ్యమైన క్లీన్ ఎనర్జీని రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ అందుబాటులోకి తేవడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతపురం, కర్నూలు వంటి జిల్లాల్లో క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి రావడంతో పాటు వేలాది మందికి ఉపాధి కలుగుతుందని మంత్రి వెల్లడించారు. కుసుమ్ పథకంతో రైతులకు, సూర్యఘర్ తో సామాన్య ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వ్యవసాయానికి పనికిరాని కొన్ని ప్రాంతాల్లోని భూముల్లో సోలార్, విండ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామన్నారు. దీని వలన ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు వేలాది మందికి ఉపాధి లభిస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా రాబోయే దశాబ్ధకాలంలో 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంలో భాగంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా స్పష్టం చేశారు

**ట్రాన్స్ ఫార్మర్ దొంగల్ని పట్టించేలా...**

రాబోయే ఐదేళ్లలో పునరుత్పాదక విద్యుత్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్ డిపార్ట్ మెంట్ ఇంజనీరింగ్ విద్యార్థులు తయారు చేసిన రోబో, ఎలక్ట్రిక్ సైకిల్, రోగులకు ఉపయోగపడే బెడ్ వంటి వివిధ ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాటి పని తీరుతో పాటు పలు అంశాలపై విద్యార్థులతో మంత్రి ఇష్టాగోష్టి ముచ్చటించారు. అదే విధంగా రైతుల వ్యవసాయ మోటార్లను కొందరు దొంగలు ఎత్తుకు పోతున్నారని దీనివలన అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నారని విద్యార్థులకు వెల్లడించారు. విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ పరంగా దొంగతనాల నివారణకు తాము కొన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అయినా విద్యుత్ మోటార్లలో ఉండే కాపర్, అల్యూమినియం కోసం అక్కడక్కడా పొలాల్లో వ్యవసాయ మోటార్ల దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. వాటిని ఆపేందుకు, ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా, రైతులకు ఉపయుక్తంగా ఉండేలా ఉన్న అవకాశాలపై పరిశోధనలు చేయాలని విద్యార్థులను మంత్రి ప్రోత్సహించారు. ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనానికి ప్రయత్నించినప్పుడు అలారం మోగడమో లేక, సమాచారం రైతులకు తెలిసే విధంగా ఏవైనా కొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమం అనంతరం సిద్దార్థ అకాడమి నిర్వహకులు మంత్రి గొట్టిపాటిని శాలువాతో సత్కరించి గౌతమ బుద్ధుని బొమ్మను బహూకరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షరీఫ్ అహ్మద్, సిద్దార్థ అకాడమి అధ్యక్షులు మలినేని రాజయ్య, సిద్దార్థ అకాడమి ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ పి వెంకటేశ్వరరావు, ప్రో వైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, కాంక్లేవ్ ఆర్గనైజర్ డాక్టర్ ఎం సునీతతో పాటు వివిధ విభాగాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలి













ఆలోచన విధానం మారాలని పిలుపునిచ్చారు. బాలికల చదువే భవిష్యత్తులో వారికి దిక్సూచిలా ఉంటుందన్నారు. బాలికలలోని ప్రతిభా పాటవాలను గుర్తించి వారు ఉన్నత స్థానాలకు ఎదిగేలా అండగా నిలవాలని ఆమె సూచించారు. డీఎంహెచ్‌వో టి. వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ హేన సుజన్ మాట్లాడుతూ తమ శాఖల పరంగా బాలికల అభివృద్ధికి, ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. సార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్ మాట్లాడుతూ బాలికల సంరక్షణ, అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్న జిల్లా యంత్రాంగంతో తాము మరింతగా కలిసి పని చేస్తామని చెప్పారు. బాల్య వివాహాల స్థానం నుంచి బాలికలకు భద్రతా విషయంలో ప్రథమ స్థానంలో నిలిచే స్థాయికి ప్రకాశం జిల్లా ఎదగాలని ఆకాంక్షించారు.

**శభాష్ వసంత**

బాల్య వివాహం చేసుకోకుండా ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న వసంత అనే విద్యార్థి ఈ సందర్భంగా చెప్పిన మాటలు ఇతర విద్యార్థులలో స్ఫూర్తిని నింపాయి. తన స్వంత ఊరు దర్శి సమీపంలోని ఒక గ్రామమని, తన తల్లిదండ్రులు లేరని, 7వ తరగతి పూర్తి కాగానే బంధువులు పెళ్లి చేయాలని చూశారని చెప్పారు. బాల్య వివాహం చేసుకోవడం ఇష్టం లేదని, ఈ విషయం పంచాయతి సెక్రటరీకి తెలియ చేసానని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బొమ్మరిల్లులో ఉంటూ బీఎస్సీ చదువుకుంటున్నానని ఆమె చెప్పగా మంత్రి, కలెక్టరు, మేయర్, ఇతర అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నిషేధం కోసం ప్రభుత్వం రుపొందించిన పోస్టర్లను ఆవిష్కరించి, బాల్య వివాహాలు చేసుకోబోమని, జరగనివ్వబోమని, భాధ్యత గల పౌరులుగా వ్యవహరిస్తామని విద్యార్థులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈవో కిరణ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, కార్మిక శాఖ సహాయ కమిషనర్ అనిత, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన, డీసీపీవో దినేష్ కుమార్, స్టేప్ సీఈవో శ్రీమన్నారాయణ, సీడీపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర వేడుకలు విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారికి త్రాగునీరు, ఇతర స్నాక్స్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ చెప్పారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను తెలియజేసేలా స్టాల్స్ ఉండాలని, ఈ దిశగా వీటి ఏర్పాట్ల విషయంలో శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచలను తెలియచేసారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ వెంట జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, డీ.ఆర్.ఓ బి చిన్న ఓబులేసు ,పలు శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు.





# ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయమయ్యేలా అవగాహన కల్పించాలి



రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ పరంగా ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. రెస్క్యూ ఆపరేషన్ ద్వారా విడిపించిన పిల్లలకు తదుపరి మెరుగైన భవిష్యత్తు కోసం అందుబాటులో ఉన్న మార్గాలను కూడా తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఐ.సి.డి.ఎస్. పీ డి హేనా సుజన్, డిసిపీవో దినేష్ కుమార్, బంగారు బాల్యం నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఏ, మెప్మా పిడి రవికుమార్, కార్మిక శాఖ సహాయ కమిషనర్ కనకదుర్గ, డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వర్లు, డిసిహెచ్‌ఎస్ సూరిబాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, డిఈఓ కిరణ్ కుమార్, జిడ్పిసిఈఓ చిరంజీవి, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, సార్ట్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్, ఐజేఎం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్యామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జివిఎస్ఎంలో జాతీయ బాలికా దినోత్సవం

## ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మి సుధారాణి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 24)**

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన మహిళా సాధికారత కమిటీ కన్వీనర్ డాక్టర్ డి సుజాత ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికల సంరక్షణ హక్కులు, విద్యా, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ డి సుజాత భారతదేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న బాల్యవివాహాలు, చట్టపరమైన హక్కులు, రక్షణ, పోషకాహారం మొదలైన అంశాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌కి ధన్యవాదాలు

## ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సిరిమామిళ్ల గోపి కృష్ణ యాదవ్



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 24)**

బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌కి ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ ధన్యవాదాలు తెలియజేస్తుందని ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు , జిల్లా అధ్యక్షుడు సిరిమామిళ్ల గోపి కృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా పొదిలి మండలం సల్లూరు గ్రామంలో గురువారం యాదవ కులానికి చెందిన వ్యక్తి మరణిస్తే స్మశానము నందు దహన కార్యక్రమాలు చేపట్టే క్రమంలో అదే గ్రామానికి చెందిన కమ్మ అగ్రకులస్తులు ఈ స్మశానం కమ్మ వాళ్ళదని, యాదవులకు ఇక్కడ ఆస్కారం లేదని ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకు శవాన్ని అడ్డగించి ఇబ్బంది పెట్టిన విషయం రామచంద్ర యాదవ్‌కి నిన్న రాత్రి 12 గంటలకు తెలియజేయగా, నేను ఆ గ్రామానికి వస్తున్నాను ఎలా దహన కార్యక్రమాలు అడ్డగిస్తారు చూద్దామని సోషల్ మీడియాలో పొదిలికి 11 గంటలకు వస్తున్నట్లు ప్రకటించిన రామచంద్ర యాదవ్. అందుకనే ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా ఇప్పటి వరకు ఇలాంటి విషయాలపై స్పందించలేదని, నిజమైన నాయకుడు రామచంద్ర యాదవ్ అని అన్నారు. అంతటితో ఆగకుండా నిన్న బాధితులు పట్ల పోలీసులు, రెవెన్యూ సిబ్బంది వ్యవహరించిన తీరుకు నిరసనగా పొదిలి పోలీస్ స్టేషన్ నందు రాస్తారోకో స్వయంగా పాల్గొని నిజమైన బహుజన నాయకుడిగా మాకు ఆదర్శంగా నిలిచారని శ్రీనివాసులు గోపికృష్ణ తెలిపారు. అందుకని రామచంద్ర యాదవ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అన్నారు.

# అగ్రకుల కమ్మ పెత్తందాన్ని వెంటనే అరెస్టు చేయాలి

**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జనవరి 24)**

ఈ నెల 17వ తేదీన దొనకొండ మండలం రుద్రసముద్రం గ్రామంలోని ఎరుకల కుటుంబాలపై అక్రమ నేరం మోపీ, మోటా వెంకటేశ్వర్లను వాళ్ళ భార్యను గేటుకు కట్టేసి గృహాలను ధ్వంసం చేసి మోటార్ సైకిల్ మరొక గృహాన్ని తగలబెట్టి ఆస్తులు లాకెళ్లిన కమ్మ పెత్తందాలు వెంటనే అరెస్టు చేయాలని, మాట వెంకటేశ్వర్ల పై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ గ్రామాన్ని సందర్శించాలని, డిఎస్పీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి కేసును నిర్వీర్యం చేసే చర్యలను ఉపసంహరించుకోవాలని ఈరోజు గిరిజన ప్రజా సంఘాలు రుద్రసముద్రం గ్రామం సందర్శించిన తర్వాత పై డిమాండ్ చేయటం జరుగుతుంది. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని, అవసరమైతే రాష్ట్రస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేస్తామని ప్రజాసంఘాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు పేరం సత్యం, ఎరుకుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కుమార్ ధర్మ, బీసీ సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ బోట్ల సుబ్బారావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తాటిపర్తి వెంకటస్వామి, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం ,సిపిఎంఎల్ రెగస్టార్ ,జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ధనరాజ్ పల్లి ఆంజనేయులు, కలల దండోరా నాయకులు అంకుల్మర్తి ప్రసాద్, యాదవ సంఘం జిల్లా నాయకులు అప్పారావు, పుట్టుపోయిన కోటి కోటి యాదవ్, బీసీ సంఘాల జిల్లా అధ్యక్షులు గుంటూరు మస్తాన్రావు, గిరిజన సంఘం నాయకులు సైదా నాయక్, యానా సంగం నాయకులు దొడ్ల శ్రీను దొడ్ల శ్రీను, ఇతర ప్రజా సంఘాల నాయకులు 50 మంది గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. డీఎస్పీని కలిసి విషయాలు చర్చించడం జరిగింది. రాజకీయ వ్యక్తులకు లొంగి కేసును నిర్వీర్యం చేసే చర్యలను చేపడితే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని డిఎస్పికీ తెలియజేయడం జరిగింది . మూట వెంకటేశ్వర్లు పై బనాయించిన అక్కమ్మ కేసును బేషరతుగా వ్యక్తి వేయాలని బాధిత కుటుంబాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, బాధితులకు గ్రామంలో జీవించడానికి అనుకూలమైన పరిస్థితిని పోలీసులు కల్పించాలని డి.ఎస్.పిని కోరారు.





# ఉమ్మడి నెల్లూరులోని ఏ నియోజకవర్గం లేని విధంగా సర్వేపల్లి అభివృద్ధి



## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 24)

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఏ నియోజకవర్గం లేని విధంగా సర్వేపల్లి అభివృద్ధి కోసం పాటుపడుతున్న తనపై మాజీ మంత్రి కాకాణి ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకోవడం ఏమిటిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపర్తి గ్రామంలో రూ10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం వద్ద ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణి తన రాజకీయ జీవితం మొత్తంలో జెడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యే, మంత్రిగా ఏం చేశారో,తాను ఓడినా, గెలిచిన ఏం చేశానో చర్చకి రావాలన్నారు. అంతేకానీ అనవసరంగా తనపై నోరు పారేసుకోవడం తగదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచించామని అక్రమ మైనింగ్ ను అడ్డుకునేందుకు సత్యాగ్రహ ఉద్యమాలు చేపట్టామన్నారు.ఆసమయంలో తనపైకి కాకాణి హిజ్రాలను పంపించారని, మండల,తాటిపర్తి ప్రజలే వారికి బుద్ధి చెప్పారన్నారు. దాతల సహకారంతో త్వరలో దక్షిణ కాలువ పూర్తి చేసి 4300 ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో మూలన పడేసిన వ్యవసాయ, నీటి పారుదల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసి మరల రైతులకు మేలు చేకూరేలా పథకాలను అందిస్తున్నామన్నారు.ప్యాకేజ్ వర్క్ లో చేయకుండానే చేసినట్లు బిల్లులు చేసుకొని, కోట్ల రూపాయల దోచుకున్న మాజీ మంత్రి కాకాణి అందరు తనలాగే ఉంటారని భ్రమపడుతున్నారని విమర్శించారు. త్వరలో సర్వేపల్లి నియోజకవర్గం తోపాటు, ఇందుకూరు పేట కూడా సుమారు రూ 1000 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటిని కూడా అందించే పథకం త్వరలో తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, తాటిపర్తి టిడిపి నాయకులు బుజ్జం సుబ్బిరామిరెడ్డి, దేవళ్ళ ఆదిశేషారెడ్డి, తాళ్లపల్లి తిరుపాల్‌రెడ్డి, బాల్రెడ్డి, హనుమారెడ్డి, కసిరెడ్డి సుబ్బారెడ్డి, పార్లపల్లి రమేష్, కందే మస్తానయ్య, పల్లవరపు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద షాపులు ఏర్పాటుతో ఇబ్బందులు

### జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వినతి పత్రం అందజేత





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 24)

నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆనంద్‌ను, వైసీపీ నాయకులతో కలిసి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ని కలిసి.. జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద షాపుల ఏర్పాటులో ఉన్న సాంకేతిక, న్యాయ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో అక్కడ సువిశాలమైన రోడ్డును ఏర్పాటు చేసి.. జాఫర్ సాహెబ్ కెనాల్..పక్కన గ్రీనరీ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారని చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్‌కు తెలిపారు. ఆ ప్రాంతంలో దుకాణాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బంది కలగడంతో పాటు.. ట్రాఫిక్ జాం ఏర్పడి.. రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని.. అంతేగాక ఆ రోడ్డు కుండా ప్రయాణించే మహిళలకు కొంత అసౌకర్యంగా మారే అవకాశం ఉందని కలెక్టర్‌కు వివరించారు. తక్షణమే ఆ ప్రాంతంలో గ్రీనరీ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి , వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిద్ధిక్ , కార్పొరేటర్ కరిముల్లా , మాజీ ఏ యం సి చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి, కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్ ,జిల్లా యువజన అధ్యక్షుడు, 13 డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో కక్షిదారుల మధ్య సమస్యల పరిష్కారం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ భారతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం అనేది భవిష్యత్తు రోజుల్లో కక్షిదారుల మధ్య సమస్యల పరిష్కారానికి మరింత మెరుగ్గా పనిచేస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ. భారతి అన్నారు. ఈరోజు శుక్రవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానంలో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 40 గంటల మీడియేషన్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మీడియేషన్ అనేది సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వేదిక అని అన్నారు. శిక్షణ ముగించిన న్యాయవాదులు, స్వచ్ఛంద సేవ ప్రతినిధులు వారికి అప్పగించిన మీడియేషన్ వ్యాజ్యాలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులకు మరియు ఇతరులకు శిక్షణ ఇచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు నగీన జైన్ ,జయగోయలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు డి.అమ్మన్నరాజా పి లలిత, సీనియర్ న్యాయమూర్తులు జి దీన ఎస్ హేమలత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# వీరరామపురం గ్రామంలో రీ సర్వే గ్రామసభ




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 24)

మండలంలోని వీరరామపురం గ్రామంలో రీ సర్వే గ్రామ సభకు రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్‌రెడ్డి హాజరై ప్రతి రైతు కచ్చితంగా భూమి హక్కు పత్రాలతో హాజరై భూమి హద్దులు చూపించుకోవాల్సిందిగా రికార్డులు సరి చూసుకొనవలసినదిగా తెలిపి ఉన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు గ్రామ సభకు హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 20-01-2024 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వారు రీ సర్వే మొదలు పెట్టి ఉన్నారన్నారు. ముందుగా ప్రతి మండలం నుంచి ఒక గ్రామం తీసుకొని పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక చేపట్టినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా మన మండలంలో వీరరామపురం గ్రామాన్ని పైలెట్ గ్రామంగా స్వీకరించి ఇప్పటికే గ్రామంలో ప్రభుత్వ భూముల గుర్తింపు గ్రామ సరిహద్దుల నిర్ణయం పనులు మొదలు పెట్టారు. 3 టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. టీంలో ఇద్దరు గ్రామ సర్వేయర్లు ఒక వీఆర్వో, ఒక వీఆర్ఏ ఉంటారు. కమ్యూనికేషన్ టీం1లో వీఆర్వో ఒకరు, వీఎస్ ఒకరు ఉంటారన్నారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో ఉప తహశీల్దార్ పర్యవేక్షణలో ఈ రీ సర్వే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె కిషోర్ కుమార్‌రెడ్డి, సర్వే డిప్యూటి ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారులు జేమ్స్, ఎస్సీ కాశయ్య, గ్రామ సర్వేయర్లు బ్రహ్మం, కాశిరెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణయ్య, లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.




# కావలి కనకపట్నం కావడం ఎమ్మెల్యే కావ్యతోనే సాధ్యం

### తిరువీధి ప్రసాద్

(షణ్ముఖ వెలుగు, కావలి, జనవరి 24)

కావలి కనకపట్నం కావడం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాద్ తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాలంలోనే కావలి పట్టణ ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా పనులు చేస్తున్నారని ఆ ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని వారు తెలిపారు. జనవరి 23వ తేదీన కావలి ట్రంకు



రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరును నామకరణ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా జీవోను విడుదల చేసిన సందర్భంగా కావలి పట్టణంలోని శుక్రవారం సాయంకాలం ఐలవ్ ఐకాన్ సెల్ఫీ పాయింట్ ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి పట్టణంలోని కూటమి నాయకులు మాగుంట పార్వతమ్మ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఐసీఎంఆర్‌లో విద్యార్థుల ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రతిష్ఠాత్మక మైన ఇండియన్ కౌన్సిల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)లో రెండు ఫెలోషిప్‌లను కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ఏడుకొండలరావు హర్షం వ్యక్తం చేసారు. ఫైనల్ ఇయర్ ఎంబీబీఎస్ విద్యార్థులు కె వైష్ణవి, జి తారాలి శ్రీను, వారి గైడెన్స్ లో డాక్టర్ భాస్కరి కొల్లి, డాక్టర్ స్పందన పమిడితో పాటు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ శ్రీదేవి ,ఫ్యాకల్టీ సభ్యులను ప్రతిష్టాత్మకమైన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఫెలోషిప్‌లు పొందినందుకు అభినందించారు. ఈ విజయం కమ్యూనిటీ మెడిసిన్ పరిశోధనలో వారి అంకితభావం, గణనీయమైన సహకారాన్ని చాటడమే కాకుండా, అకడమిక్ ప్రావీణ్యానికి, సమాజ సేవకు కళాశాల కట్టుబాటును ప్రతిబింబిస్తుంద అని తెలిపారు.

**ఐసీఎంఆర్ ఫెలోషిప్ ప్రోగ్రాం వివరాలు :**

భారతదేశం మొత్తం మీద 7,000 మెడికల్, డెంటల్, నర్సింగ్ విద్యార్థులు ఐసీఎంఆర్ ఎస్‌టీఎస్ ప్రాజెక్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 500 మంది ఎంపికయ్యారు. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల నుండి మూడవ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులలో ఇద్దరు ఎంపికయ్యారు.

**పరిశోధన అంశం :** ఒంగోలు పట్టణ పేదవారిలో ప్రీ స్కూల్ పిల్లల (9-19 నెలలు) కోసం విటమిన్ ఎ సప్లిమెంటేషన్ కవరేజీ పై అడ్డంకులు , సులభతలు, ఒక క్రాస్-సెక్షనల్ స్టడీ

విద్యార్థి: కొర్లకుంట వైష్ణవి, గైడ్ : డాక్టర్ భాస్కరి కొల్లి, అసోసియేట్ ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసిన్

**పరిశోధన అంశం :** దక్షిణ భారతదేశంలోని ఒక జిల్లాలో వికలాంగత కలిగిన గిరిజన పిల్లల జీవన నాణ్యత మరియు వారి కుటుంబాలపై భారాన్ని అంచనా వేయడానికి ఒక అధ్యయనం.

విద్యార్థి: గోపలుని తారాలి శ్రీ, గైడ్ : డాక్టర్ స్పందన పమిడి, అసిస్టెంట్ ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసిన్.







# జిజిహెచ్‌లో అందుబాటులోకి బ్యాటరీ వాహనాలు

### ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి సొంత నిధులతో మరమ్మతులు

### ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జిజిహెచ్ సూపరింటిండెంట్, సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

అడిగిందే తడవుగా ప్రజల అవసరాలు తీర్చే నేత గా మాగుంట శ్రీనివాసులరెడ్డి అందరికీ విదితమే. ప్రజారోగ్యం పట్ల ఆయనకున్న నిబద్ధత వెలకట్టలేనిది. జి జి హెచ్ కు వచ్చే దివ్యంగులు, లేదా నడవలేని వారి కోసం స్ట్రెచర్ సదుపాయం ఉన్న రెండు బ్యాటరీ వాహనాలు 2019 ఎంపి లాడ్స్ నిధుల నుంచి సమకూర్చారు. కొంత కాలం వాహనాలు పేషెంట్లకు సేవ లో వున్నాయి. అయితే ఇవి రెండు సాంకేతిక సమస్యలతో పని చేయడం లేదు. దీంతో వాటి అవసరాన్ని గుర్తించిన జి జి హెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ జమున ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపి తన కార్యాలయ సిబ్బందిని పురమాయించారు. పలు మార్లు సదరు కంపెనీ వారు జి జి హెచ్‌ను లో ఉన్న బ్యాటరీ వాహనాలను పరిశీలించి మరమత్తులు ప్రారంభించారు. ఎట్టకేలకు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి చొరవతో నేడు రెండు బ్యాటరీ వాహనాలు పేషెంట్లకు అందుబాటులో వచ్చాయి. వాటిని జి జి హెచ్ డిప్యూటీ సూపరింటెడెంట్ డా ప్రభాకర్, డెప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత పరిశీలించారు. తక్షణమే వాహనాల్ని పేషెంట్లకు సేవ ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అడిగిన వెంటనే స్పందించి, బ్యాటరీ వాహనాలను తన సొంత నిధుల తో ( దాదాపు మూడు లక్షలు) బాగు చేయించి పేషెంట్లకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డికి దక్కుతుంది అని ఈ సందర్భంగా ఎంపి మాగుంటకి సూపరింటిండెంట్ డాక్టర్ టి జమున, అడ్మినిస్ట్రేటర్ కె ఆదెయ్య లు కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి

## కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నిరసన
## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచకుండా కాకమ్మ కబుర్లతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సమంజసం కాదని, అందుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈరోజు ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు థాళిబజావ్ పేరుతో వినూత్నంగా నిరసన తెలుపుతున్నట్టు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన డబుల్ ఇంజన్ సర్కార్ ఒక్క పథకాన్ని మాత్రమే పాక్షికంగా అమలు పరిచి గొప్పలు చెప్పుకుంటుందని సైదా తీవ్రంగా విమర్శించారు. మహిళలకు ఉచిత సౌకర్యం కానీ, తల్లికి వందనం కార్యక్రమం కానీ, నిరుద్యోగులకు రూ.20 లక్షల ఉద్యోగాలు కల్పించడంలో గాని, నిరుద్యోగ భృతి రూ.3,000 ఇవ్వడంలో గాని, రైతులకు రూ.20 వేల రూపాయలు రైతు భరోసా కానీ, మహిళలు ఒక్కొక్కరికి ప్రతి నెల రూ.1500 రూపాయలు రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో వేస్తామని చెప్పిన మాటలు నీటి మూట లుగా మిగిలిపోయాయని సూపర్ సిక్స్ లో కేవలం ఒకే ఒక్క పథకం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్నీ పాక్షికంగా అమలుపరుస్తున్నారని ఆయన అన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచకుండా మొద్దు నిద్రపోతున్న టిడిపి ఆధ్వర్యంలోని భాగస్వామ్య కూటమిని నిద్ర లేపేందుకు లిదాళీ బజావ్ కార్యక్రమం చేపట్టినట్లు సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లా పార్టీ ఇంచార్జ్ గౌతు సత్యేంద్ర బాబు పాల్గొంటారని, అలాగే జిల్లాకు చెందిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు, జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు పార్టీ మండల పట్టణ అధ్యక్షులు, వివిధ విభాగాల జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

జిల్లా పార్టీ సమీక్ష సమావేశం : నిరసన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు జిల్లా పార్టీ కార్యాలయంలో ఒంగోలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, జిల్లా పార్టీ ఇంచార్జ్ గౌతు సత్యేంద్ర బాబు నియోజకవర్గ పార్టీ సమన్వయ కర్తలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు సైదా తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలో పార్టీ సంస్థ గత నిర్మాణం , జై బాపూ జి! జై భీమ్! జై సంవిధాన్ కార్యక్రమం, జిల్లాలో పార్టీ పురోభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు ప్రణాళికపై చర్చించి తీర్మానిస్తారు.

# ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉపయోగించుకోవాలి

## ఆర్టీసీ డిపోకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పంపిణీ చేసిన
## ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)**

ఆర్టీసీ ప్రయాణికుల ప్రథమ చికిత్స సౌకర్యార్థం దృష్ట్యా ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఫస్ట్ ఎయిడ్ బాక్సులను ఆర్టీసీ డిపో ఆవరణలో ఏపీఎస్ఆర్టీసీ ఒంగోలు డిపో మేనేజర్ డి శ్రీనివాసులకి బహుకరించారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకల, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ తన చిన్నప్పటి నుండి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థతో అనుబంధం కలిగి ఉందని ,అలాగే వారి కుటుంబ సభ్యులలో కూడా ఆర్టీసీ ఉద్యోగస్తులు ఉన్నారని ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ,కార్మికులు, ఉద్యోగస్తులకు ఆరోగ్యరీత్యా ఎటువంటి ఇబ్బంది వచ్చినా వారికి సేవ చేయడంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ , డిపో మేనేజర్ కోరిక మేరకు ఆర్టీసీ బస్సులలో ప్రథమ చికిత్స కిట్లు అందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే ప్రతి నెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఈ వైద్య శిబిరం నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచిత ఓపి, ఉచితంగా బిపి, షుగర్, థైరాయిడ్ ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, నరాల స్పర్శ పరీక్ష, హిమోగ్లోబిన్ ,గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ చేయబడతాయని ఆర్టీసీ కార్మికులు ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ ఒంగోలు డిపోకు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ ఎల్లప్పుడు తమ సహాయ, సహకారాలు అందిస్తున్నారని తెలియజేశారు. అలాగే కొత్తపట్నం బస్టాండ్ ఆవరణలో, పార్సిల్ కౌంటర్ ఆవరణలో సిమెంట్ బెంచ్‌లు బహుకరించారని, ఆర్టీసీ ప్రయాణికులు ,కార్మికుల ప్రథమ చికిత్స సౌకర్యార్థం ఫస్ట్ ఎయిడ్ బాక్సులను బహుకరించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అసిస్టెంట్ ఇంజనీర్(మెకానిక్)విజయ, సూపరింటెండెంట్ బాలిశెట్టి ఫణి కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రావు, రీజినల్ మేనేజర్ ఆఫీస్ అసిస్టెంట్ చిన్నయ్య సూరి, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు







**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 24)**

కంభం పట్టణంలోని బృందావనం ఫంక్షన్ హాల్లో కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల ఆటో, స్కూల్ బస్ ఇతర వాహనాల డ్రైవర్లకు డీఎస్పీ నాగరాజు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కూలీలను వాహనాలలో తరలిస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై వారికి వివరించారు. పరిమితికి మించి వాహనాలలో కూలీలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి నాగరాజు తెలిపారు. ఆటో వెనుక బాగాన ఉండే డోరును శాశ్వతంగా మూసివేయాలని చెప్పారు. వాహన సామర్థ్యాన్ని మించి ఎటువంటి వస్తువులు తరలించరాదని డిఎస్పి నాగరాజు తెలిపారు. నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వాహనాలను సీజ్ చేస్తామని డిఎస్పి నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంభం సీఐ, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మార్కాపురం ఆర్టీఓ పాల్గొన్నారు.





# షేక్ పెద్ద హాజీ మలన్ కుమార్తె వివాహానికి హాజరైన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 24)**

స్థానిక పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, షేక్ హాజీ గౌస్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నీహా, అబ్దుల్ ఖాదిర్‌ల వివాహా వేడుక



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 24)**

పట్టణంలోని విశ్రాంత పంచాయతీ కార్యదర్శి స్వర్గీయ షేక్ సత్తార్ కుమారుడు పెదహాజి మలన్, పర్వీన్ దంపతుల కుమార్తె నీహా, సయ్యద్ జిలాని సాహెబ్, హలీమా దంపతుల కుమారుడు అబ్దుల్ ఖాదిర్‌ల వివాహ వేడుక పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, బోయిల్ల నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో పామూరు మండల నాయకులు యారవ శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, షేక్ షంషూర్, చిన్న హాజీ మలన్, వెటర్నరీ డాక్టర్ మునీర్, అబ్దుల్, హెచ్‌ఎం రఫీ, తదితర బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# ఉత్తమ పౌరులుగా బాధ్యతలను నిర్వహించండి

## కమిషనర్ సూర్య తేజ




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 24)**

నేటి విద్యార్థులే రేపటి ఉత్తమ పౌరులుగా నిలిచి ప్రజాస్వామ్య పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆకాంక్షించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 21 వ తేదీన 117 నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రాంగణంలో క్విజ్, ఎస్సే రైటింగ్ , వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో కమిషనర్ శుక్రవారం శుభాకాంక్షలతో విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను గురించి విద్యార్థులలో చైతన్యం కలిగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు పోటీలను నిర్వహించామని తెలిపారు. విజేతలుగా నిలిచిన 21 మంది విద్యార్థులతో కమిషనర్ మాట్లాడుతూ వారి భవిష్యత్ ఉన్నత ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు 5, 4, 3 వేల రూపాయల నగదు బహుమతులు, ప్రోత్సాహక పత్రాలను కమిషనర్ అందించి విద్యార్థులంతా పోటీ తత్వాన్ని అలవర్చుకొని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఆర్.ఓ. షఫి మాలిక్, యంఈఓ తిరుపాలు, ఈడిటి ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు, చక్రపాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు విధులకు ఆటంకం కల్గించిన బిసివై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

## బోడె రామచంద్ర యాదవ్ పై కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 24)



పోలీసు విధులకు ఆటంకం కల్గించి, పోలీసులను గాయపరిచే విధంగా ప్రేరేపించిన బిసివై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి వేమన తెలిపారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సల్లూరు గ్రామం నందు పూర్వము నుండి రెండు వర్గాల వారికి వేరు వేరుగా స్మశానవాటికలు ఉన్నప్పటికీ, ఎలిగల వెంకటేశ్వర్లు అను ఒక కులమునకు చెందిన వ్యక్తి చనిపోగా, వారు మరొక కులస్తులకు చెందిన స్మశాన వాటికలోనే మృతుడు శవానికి అంత్యక్రియలు నిర్వహించాలని, గత 50 సంవత్సరాలుగా ఉన్న ఆచారం పేరుతో మేమే అక్కడ దహనం చెయ్యాలనే అంతర్లీన కుట్రలో భాగం గా విజయవాడలో ఎంఎల్‌సి చేయబడిన వ్యక్తి మృతదేహాన్ని సల్లూరు గ్రామానికి తీసుకునివచ్చి అక్కడ వేరే వర్గంతో కావాలని గొడవపడే ఆలోచనతో ఓ సంఘంగా ఏర్పడి నినాదాలు చేస్తూ, ఊరేగింపుగా వెళుతుండగా, పోలీసు వారు వారికి నచ్చచెప్పి ఇతర వర్గంతో గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా చేద్దామని ప్రయత్నం చేశామన్నారు. వారు పోలీసు వారి మాటలు వినకుండా, వారి విధులకు ఆటంకం కలిగించి, మృతుని మృతదేహంను మరొక వర్గానికి చెందిన స్మశానవాటికలోనే అంత్యక్రియలు నిర్వర్తించుకోవాలని కావాలని సమస్యని సృష్టించినప్పటికీ రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు అక్కడికి వెళ్లి ఎప్పటికప్పుడు సమస్యని పరిష్కరించాలని ప్రయత్నం చేసి వారికి ప్రత్యామ్నాయం చూపించినప్పటికి వినలేదన్నారు. కొంతమంది అప్పటికప్పుడు వారికి స్మశాన వాటికలో కొంత భాగాన్ని రాతపూర్వకంగా వ్రాసి ఇస్తేనే, మృతుని మృతదేహంకు అంత్యక్రియలు చేస్తామని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారితో వాగ్వివాదం చేసి గొడవపడ్డారన్నారు. ఎంత చెప్పినా వినకుండా మృతుని శవాన్ని గ్రామ ప్రజలు మరొక వర్గానికి సంబంధించిన స్మశాన వాటిక ముందు దారిలో రోడ్డుకు అడ్డంగా ఉంచి వెళ్లిపోయారన్నారు. దానికి రెవెన్యూ, పోలీసు వారు స్పందించి అవతలి వర్గంతో మాట్లాడి దహనసంస్కరణలకు వీలు కలుగజేసినప్పటికీ వినకుండా శాంతిభద్రతలకు విఘాతం కలుగజేశారన్నారు. అయినా సమన్వయంతో సదరు మృతదేహాన్ని వారి అభీష్టం మేరకు వారు కోరుకున్న దగ్గరే దహనం చేయడం జరిగిందన్నారు. ఊరిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఈ విషయమై శుక్రవారం భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడైన బోడె రామచంద్ర యాదవ్ సల్లూరు గ్రామంలోని కొంత మంది యాదవ కులస్తులతో కలిసి ఎటువంటి అనుమతి లేకుండా ర్యాలీగా, పొదిలి టౌన్‌లోని పొదిలి పోలీస్ స్టేషన్ ఎదుట గల కర్నూలు - ఒంగోలు హైవే పై కూర్చొని వచ్చి పోయే వాహన రాకపోకలను ఆపివేసి, సాధారణ ప్రజానీకంను భయభ్రాంతులకు గురిచేసి, పోలీసు వారిని బెదిరించే విధంగా ప్రయత్నించారన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న 108 అంబులెన్స్ వాహనానికి కూడా దారి ఇవ్వకుండా అడ్డుకుని సదరు బోడే రామచంద్ర యాదవ్ కేవలం ఒక కులం వారిని రెచ్చగొట్టి సల్లూరు గ్రామంలో ప్రశాంతతకు భంగం కల్గించే విధంగా అక్రమ సమూహం ఏర్పరిచి పొదిలి పట్టణం నందు 163 బిఎన్ఎస్ఎస్ కింద ఆర్డర్లు ఉన్నా కూడా ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఆందోళన చేశారన్నారు. ఈ విధంగా చేయకూడదు అని తెలిపి అడ్డుకున్న పోలీసు వారి విధులను ఆటంకపరిచి, పోలీసు వారిని గాయపరిచినందున పొదిలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుంధన్నారు. దీనిని పోలీసు వారు వారి పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించి కేసుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అసలైన నిందితులు అందరిని అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీనికంతటికీ కారణమయిన బోడే రామచంద్ర యాదవ్ అరెస్టు వ్యవహారంలో పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని ఎస్ఐ వి వేమన తెలిపారు.

# డ్రైనేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జనసేన పార్టీ కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త మనోజ్







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 24)

మండలంలో చెరువుకొమ్మపాలెం గ్రామంలో శుక్రవారం జనసేన నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా చెరువుకొమ్మపాలెం గ్రామంలోని ప్రజలతో మాట్లాడి గ్రామాన్ని పరిశీలించి ఏ సమస్య ఉందని తెలుసుకొని పంచాయతీ కార్యదర్శితో కనపర్తి మనోజ్ ఫోన్లో మాట్లాడారు. అతి తొందరలో డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలియజేశారు. మనోజ్ మాట్లాడుతూ ఈసమస్యలను మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయుల స్వామి దృష్టికి తీసుకొనివెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు షేక్ ఖాజావలి, గోగన చిన్నబాబు, కనపర్తి మదనమోహన్, నల్లపు పెద్ద బ్రహ్మయ్య, పులి రాజేష్, బిరుదుల దానయ్య, ఎదురు వసంతరెడ్డి, బిరుదుల ఏసోబు, చొప్పర క్రాంతి, సత్తెనపల్లి చంద్ర, వేల్పుల వెంగళరావు, నల్లపు వీరనారాయణ, ముప్వ కోటేష్, ముప్వా చిన్న, ముప్వా నాని, దారం పవన్ కుమార్, తాళ్లూరి నరసింహం, ముప్వ రమేష్, గెరిక మహేష్, బెజవాడ రాజేష్ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 24)

మండలంలోని ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి 24న బాలిక దినోత్సవం నిర్వహించబడుతుంది సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లనగానే సమాజంలో చిన్న చూపు చూస్తున్నారు. అంతేగాక కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. విద్యార్థి దశ నుండే ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, మహిళా పోలీస్ శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థులు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, జనవరి 24)

మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయి శ్రీవాణి, శృతి, లోహిత, సిరి చందన, అమృత రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపికైనట్లు పి.డి కె వనజ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుండి 29 వరకు అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటీ తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం ఓబుల్ పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులును ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు, స్కూల్ స్టాఫ్, హాకీ క్లబ్ మైనంపాడు సభ్యులు అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ స్పూర్తితో 25న ఓటర్ల దినోత్సవాన్ని జరపాలి

## దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

జనవరి 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్పూర్తితో నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా, లింగ బేధం లేకుండా, ధనిక - పేద తారతమ్యం లేకుండా వయోజనులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన మహోన్నతుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలనలో జమీందారులు భూస్వాములు విద్యావంతులైన కేవలం 15 శాతం మంది ప్రజలకే ఓటు హక్కు ఉండేదన్నారు. మహిళ అయినందున రెండు వందల సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పాలించిన బ్రిటీష్ రాజ్య వంశంలోని విక్టోరియా మహారాణికి లండన్‌లో ఓటు హక్కు లేదన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో ఓటు హక్కు ప్రధానమైందన్నారు. ప్రపంచ చరిత్రలో మహిళలు, జాతిపరమైన మైనారిటీలు మరియు ఆస్తి లేని పేద ప్రజలకు అనేక దేశాల్లో ఓటు హక్కు నిరాకరించబడిందన్నారు. ఇవన్నీ చూసిన అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా భారతీయులందరికీ ఓటు హక్కు కల్పించారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఓటు ఇచ్చేందుకు మొదట గాంధీ, నెహ్రూ, పటేల్ ఇష్టపడలేదన్నారు. అంబేద్కర్ పట్టుబట్టి ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా, రాజ్యాంగాన్ని రాశారన్నారు. అందుకే ధనిక - పేద, స్త్రీ - పురుష, అగ్ర వర్ణాలు - శూద్రులు - నిమ్న వర్గాలు అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క భారతీయుడికి ఓటు హక్కు వచ్చిందన్నారు. జనవరి 25న ఓటర్ల దినోత్సవాన్ని ప్రచారం చేసే క్రమంలో అంబేద్కర్ చిత్రపటంతో కాకుండా, సినిమా యాక్టర్ల బొమ్మలతో ప్రచారం చేయటాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. అంబేద్కర్ దళితుడు కాబట్టే, ఆయన ఫోటోలతో కాకుండా సినిమా నటులు, క్రీడాకారుల ఫోటోలతో ప్రచారం చేస్తున్నారన్నారు. జనవరి 25న ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు దండలు వేసి అనంతరమే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, వివిధ సంఘాల నాయకులు కాకుమాను రవి, కసుకుర్తి రాజు, మక్కెన వర కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రత నియమాలపై డ్రైవర్‌లకు అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉపర రవాణా కమిషనర్ వారి కార్యాలయము, ఒంగోలు నందు స్కూలు, కాలేజీ బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రత నియమాల మీద అవగాహన సదస్సు, మెడికల్ అండ్ హెల్త్ చెకప్ ,కంటి పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల, మోటార్ వాహనం తనిఖీ అధికారి కె రామచంద్ర రావు మాట్లాడుతూ స్కూలు, కాలేజీ బస్సు డ్రైవర్లు అందరూ విధిగా యూనిఫారం ధరించాలని, మద్యం తాగి ,అధిక వేగంతో వాహనమును నడపరాదని సరైన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వాహనములో ఫైర్ అలారం సిస్టం, ఫైర్ డిటెక్టివ్ సిస్టంలపై అవగాహన, ఇతర అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లు తీసుకోనవలసిన జాగ్రత్తలు తదితర అంశాల పై కె జయప్రకాష్ సహాయ మోటార్ మోటార్ వాహన తనిఖీ అధికారి అవగాహన కల్పించారు. అనంతరం ఉప రవాణా కమీషనర్ ఆర్ సుశీల కంటి పరీక్షల, మెడికల్ హెల్త్ చెకప్ శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ కాల్విన్ ఎం ఎస్, మోడరన్ ఐ హాస్పిటల్, డాక్టర్ ఎంవి రమణరెడ్డి, ఎంబిబిఎస్, డిఓ, డిఎన్‌బి డాక్టర్ బి రామాంజనేయులు, ఎంబిబిఎస్ కిమ్స్ హాస్పిటల్ మోటార్ వాహన తనిఖీ అధికారి ఏ కిరణ్ ప్రభాకర్, ఎల్ సురేంద్ర ప్రసాద్, జి భాస్కరరావు, సహాయ మోటార్ తనిఖీ అధికారులు కే జయప్రకాష్, యు ధర్మేంద్ర, బి భాను ప్రకాష్, శ్రీనివాసులు ఏవో, తదితరులు పాల్గొన్నారు.






# గ్రంథాలయ పరిషత్ నూతన చైర్మన్ గోనుగుంట్లను కలిసిన ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగ సంఘ నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ నూతన చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగ సంఘ నాయకులు, రాష్ట్ర సంఘ నాయకులు కలసి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి గ్రంథాలయ వ్యవస్థను త్వరలోనే అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళటానికి నావంతు సహకారం తప్పకుండా ఉంటుందని,రాష్ట్రంలో గ్రంథాలయ వ్యవస్థ రూపురేఖలే మార్చే విధంగా ముందుకెళదామన్నారు.










## ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో మార్కాపురంలో

# మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభం











**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 24)**

మార్కాపురం పట్టణంలోని 1వ వార్డులో "మన ఊరు -మన ఎమ్మెల్యే " కార్యక్రమాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వార్డులోని సమస్యలను తక్షణమే పరిష్కరించడమేనన్నారు. ఒకటో వార్డులో అధికారులు, నాయకులతో కలసి పర్యటించారు. ముఖ్యంగా ఒకటో వార్డ్‌లో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని, శుక్రవారం సాయంత్రానికి డ్రైనేజీ పరిశుభ్రం చేయాలని అధికారులకు తక్షణ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇక రెండవ సమస్య పంట కాలువ పూర్తిగా డ్రైనేజీతో వ్యర్ధాలతో నిండిపోయి ఉందని, దాంతో వార్డులో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని, వార్డ్ ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిని శుభ్రం చేయడానికి తక్షణమే టెండర్లు పిలుస్తున్నామని స్పష్టం చేశారు. మూడో సమస్య అక్కడక్కడ త్రాగునీటి సమస్య ఉన్నదని వార్డ్ ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారుని గతంలో కాంట్రాక్టు చేసిన వారు అసంపూర్తిగా పూర్తి చేశారని, తక్షణమే ఆ కాంట్రాక్టర్లను పిలిచి దాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ప్రపంచ విద్య దినోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 24)**

మండల కేంద్రంమైన ఉలవపాడు జీ వీ ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున జి ఎల్ సుధారాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్య ఒక మిర్చి ఒక నిదర్శనం దానిని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ విద్యా వేడుకలు ప్రతి సంవత్సరం జనవరి 24 తేదీన జరుపుకుంటారు. విద్య అవసరం గుర్తించి ఐక్యరాజ్యసమితి ఉత్సవం చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లలకు విద్య నాణ్యత మారుతూ ఉంటుంది మిలియన్ల మంది ఇప్పటికీ ఈ ప్రాథమిక మానవ హక్కును కోల్పోతున్నారు. మెరుగైన విద్య సంస్థల కోసం ప్రచారం చేయడానికి అందరికీ విద్య అందుబాటులో ఉండటానికి ప్రపంచవ్యాప్తంగా విద్యా దినోత్సవ వేడుకలను జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు. ఆంగ్ల అధ్యాపకుడు డాక్టర్ వి శివ ప్రసన్న కుమార్‌రెడ్డి విద్య గురించి వివరించారు.







# భ్రూణహత్యలు అరికడదాం.. బాలికలను బతకనిద్దాం..

### చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

### బాలికల సాధికారతే భారతదేశం సాధికారత

### డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 24)**

జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కనిగిరిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ సమగ్ర శిక్ష గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సార్డ్స్ కెవెస్‌సి ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సయ్యద్ హసీనా బేగం అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు బంగారం - వారి బాల్యం కాపాడటం మన బాధ్యత అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ భ్రూణహత్యలు అరికడదాం బాలికలను బతకనిద్దాం అనే స్లోగన్‌తో ఆడపిల్లల సంరక్షణ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు విద్య అవకాశాలను కల్పించి ఉద్యోగ ఉపాధి రంగాల్లో ప్రోత్సహించాలని అన్నారు. అప్పుడే ఆడపిల్ల పట్ల వివక్ష తొలగిపోయి రాజ్యాంగం సూచించిన లింగ సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. బాలికలకు సమాజంలో రక్షణ ఉందని నమ్మకాన్ని కల్పించే బాధ్యత ప్రభుత్వం ఒక్కతే కాదని పౌర సమాజం కూడా తీసుకోవాలని కోరారు. కనిగిరి డివిజన్ డి ఎల్ డి ఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాలికల సంరక్షణ హక్కులు తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించడమే జాతీయ బాలికా దినోత్సవం లక్ష్యమని అన్నారు. బాలికల సాధికారతే భారతదేశం సాధికారత అని అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం పై అవగాహన కలిగించారు. బేటి బచావో బేటి పడావో అనేది ప్రభుత్వ నినాదమే కాదని మనందరి నినాదం కూడా కావాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సృజన అన్నారు. బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుమతి, ధనలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ టుడే హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మహిళా పోలీస్ స్వప్న, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ, సార్డ్స్ సంస్థ కెవెస్‌సిఎఫ్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి, కరాటే మాస్టర్ రాజేష్ ఖన్నా, తదితరులు పాల్గొన్నారు.






## ముమ్మడి బాలకృష్ణ కుమారునికి సూర్యశ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)**

నెల్లూరుకి చెందిన పక్షవాతంతో బాధపడుతున్న ముమ్మిడి బాలకృష్ణ కుటుంబానికి వారి బాబు ముమ్మడి కార్తీక్ కాలేజీ ఫీజు నిమిత్తం సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్‌ఆర్‌ఐ కిరణ్ సహకారంతో రూ. 18,000లను ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన యశోద ఆమె భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు. బాధ్యత పెరగడంతో మొదటగా నాలుగు ఇళ్లల్లో పాచి పని చేస్తూ కొంత సంపాదించి తదుపరి ఒక చిన్న టిఫిన్ బండి పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు అమ్మాయికి ఏదో ఒక విధంగా తన కష్టం మీద మ్యారేజ్ చేయడం జరిగింది. అబ్బాయి చదువులకు, భర్తకు మందులకు, ఇంటికి సంబంధించిన బాధ్యతలు మొత్తం కూడా భారంగా ఉందంటూ మన ఒంగోలులోని సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్‌ని కలవగా నేను వెంటనే విచారించి ఈరోజు బాబు చదువుతున్న కాలేజీకి వెళ్లి ఫీజు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## దొరువు పరిసర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూం






**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 24)**

కనిగిరి పట్టణ ప్రజలు సేద తీరటానికి, భక్తులు శివాలయం దేవస్థాన దర్శనానికి వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దొరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి దొరువు ప్రాంతాన్ని పరిశీలించారు. గతంలో రూ. 26 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు ఇరువైపులా ఫెన్సింగ్ వైర్ తో ఏర్పాటు చేసి పట్టణ ప్రజలు, మహిళలు, భక్తులు వెళ్లేందుకు రక్షణ ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శివాలయం కెళ్ళే మార్గ మధ్యలో మరమ్మతులకు గురైన మూడు ఇనుప విద్యుత్ స్తంభాలను స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దరువు పరిసరాలు ప్రాంతాలు అభివృద్ధి చేయడంతో పాటు శివాలయం భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల మల్లికార్జున, కోటేశ్వరావు, సంటేషన్ ప్రసాద్‌రెడ్డి, అరుణోధర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సమావేశానికి బయలుదేరి వెళ్లిన ఎంఆర్పీఎస్ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 24)**

విజయవాడలో జరిగే ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యవర్గ సమావేశానికి బయలుదేరి వెళ్లారు కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు. కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు విజయవాడలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఎంఆర్పిఎస్ కార్యవర్గ సమావేశానికి కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ జై పి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ కనిగిరి తాతపూడి శ్యామ్ ,వెలిగండ్ల మండల పోయి ఇంచార్జ్ పల్లె పోగు యోహాన్ మాదిగ, మన్నేపల్లి మనోహర్ మాదిగ, మొదలైన వారు విజయవాడకు బయలుదేరి మన జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజుతో కనిగిరి స్థితిగతులు గురించి వివరించారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com